01ATP09F_01ATP09F.qxd 09-03-2025 PM 10:32 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 10 మార్చి 2025 పేజీలు : 04


# హర హర మహాదేవ..!!

- వైభవంగా చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవం
- సాంప్రదాయ బద్ధంగా కొనసాగిన రథోత్సవ కార్యక్రమాలు
- చంద్రమౌళీశ్వస్వామి, గవిసిద్దేశ్వరస్వామికు ప్రత్యేక పూజలు
- వేలాదిగా హాజరైన భక్తజనం-భారీ పోలీస్ బందోబస్తు
- 35 నిమిషాలపాటు ఏకధాటిగా కొనసాగిన రథోత్సవం




**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామివార్ల మహా రథోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ శుద్ధ దశమి ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. మహా రథోత్సవం సందర్భంగా ఉదయం నుండి చంద్రమౌళీశ్వరునికి, గవిసిద్దేశ్వరునికి, తొలి పీఠాధిపతి కర్తృ కరిబసవస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సాంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరుడి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గవిమఠం సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.రాణి, వివిధ మఠాల పీఠాధిపతులు వెంటరాగా ఊరేగింపుగా తీసుకొచ్చి అత్యంత శోభాయమానంగా పూలు, బొమ్మలు, అరటి గెలలు, మామిడి తోరణాలతో అలంకరించిన బ్రహ్మరథంలో కొలువుదీర్చారు. అనంతరం బలిహరణ, ఇత్యాది సాంప్రదాయ పూజా కార్యక్రమాలు జరిపి బ్రహ్మ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు బాజా భజంత్రీల నడుమ బాణా సంచా పేల్చి గజలక్ష్మి ముందు నడుస్తుండగా 'హరహర మహాదేవ శంభో శంకర' అంటూ రథాన్ని 5.55 గంటల సమయంలో భక్తులు ముందుకు లాగారు. రథాన్ని ఎదురుబసవన్న గుడి వరకు లాగి అక్కడ బసవేశ్వరుడి ఆలయంలో పూజల అనంతరం తిరిగి 6.30 గంటలకు యథాస్థానానికి చేర్చారు. దారిపొడవునా రథంపై భక్తులు చీనీ, అరటి కాయలను విసిరి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు హాజరుకావడంతో మఠం ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్, ఆర్ఐ రామకృష్ణ, వివిధ ఆలయాల కార్యనిర్వహణ అధికారులు, వీరశైవ సమాజం బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


ప్రత్యేకాలంకరణలో చంద్రమౌళీశ్వరస్వామి మూలవిరాట్

### గ్రామ పంచాయితీ ద్వారా రథానికి పూలమాలల సమర్పణ

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయితీ ద్వారా సంప్రదాయం ప్రకారం చ ంద్రమౌళీశ్వరస్వామి వార్ల బ్రహ్మ రథానికి భారీ పూలమాలలను సమర్పించారు. స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం నుండి సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు, ఉద్యోగులు సిబ్బంది భారీ పూలమాలలను, మిఠాయిలను మేళతాలతో గజలక్ష్మి వెంట నడవగా గవిమఠానికి చేర్చి రథానికి అలంకరించారు. అనంతరం అధికారులు పీఠాధిపతి ఆశీర్వచనాలు తీసుకోగా భక్తులకు పంచాయితీ ద్వారా మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం పీఠాధిపతి జగద్గురు చంద్రమౌళీశ్వరస్వామి ఆశీర్వచనాలు పొందారు.


రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తజన సందోహం




రథం ముందు సంప్రదాయ పూజల నిర్వహిస్తున్న దృశ్యం

### పట్టువస్త్రాలు అందించిన నెట్టికంటి ఆంజినేయస్వామి దేవస్థానం అధికారులు :

చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా కసాపురం నెట్టికంటి ఆంజినేయస్వామి దేవస్థానం అధికారులు ఆదివారం ఉదయం చంద్రమౌళీశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వామికు పట్టువస్త్రాలను బహుకరించారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుపించి పట్టువస్త్రాలను అందించగా మఠం సహాయ కమీషనర్ కె.రాణి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కసాపురం నెట్టికంటి ఆంజినేయస్వామి దేవస్థానం ఏఈఓ వెంకటేశ్వరుడు, సూపరింటెండెంట్ వెంకటేష్, సీనియర్ సహాయకులు వేమన్న, జూనియర్ సహాయకులు నాగేశ్వరయ్య, వేద పండితులు అనంత పద్మనాభశర్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

### శివయ్యకు గణపయ్య సాయం :

కాగా చంద్రమౌళీశ్వరస్వామి రథం ఎదురు బసవన్న గుడివద్ద నుండి వెనక్కు వచ్చే సమయంలో కొద్దిసేపు మొరాయించగా మఠం ఏనుగు గజలక్ష్మి సాయం అందించింది. రథం ఎదురుబసవన్న గుడి వరకు సాఫీగానే చేరుకొని అక్కడి నుండి తిరిగి వేగంగానే యథాస్థానానికి చేరుకునే సమయంలో కొంత సేపు మొరాయించింది. గణపయ్య సాయంతో ఎక్కడా ఎలాంటి ఆటంకం లేకుండా రథోత్సవ కార్యక్రమం సాఫీగా సాగడం విశేషంగా చెప్పాలి.

### పోలీసుల భారీ బందోబస్తు :

బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు, ట్రైనీ డీఎస్పీ అశ్రఫ్ అలీ ఆధ్వర్యంలో ఉరవకొండ, గుంతకల్లు, కూడేరు, వివిధ సర్కిళ్లకు చెందిన వందలాది మంది పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో ఉరవకొండ యుపీఎస్, రూరల్ సీఐలు బి.మహానంది, సయ్యద్ చిన్నగౌస్, ఎస్ఐ పి.జనార్ధన నాయుడు బృందం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

# శ్రీవారి సంబరానికి శ్రీకారం

- ఖాద్రీషుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- కళ్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి నారాలోకేష్

**కదిరి, మార్చి 9 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకుర్పాణకు శ్రీకారం చుట్టారు. యాగశాలలో శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. పక్షం రోజులపాటు సాగే ఈ ఉత్సవాలకు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అష్టదిగ్పలకులను వేడుకోవడం, ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆమ్వానించి అంకురార్పణ అంటారు. యాగశాలల్లో పుణ్యావచనం నిర్వహించి శ్రీవారి ఆలయంలో స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన విశ్వకేషుని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేష సమర్పణ చేసి, అనంతరం ఆలయ మర్యాదలకు ఈశైన్య దిక్కునకు వెళ్లి ఉత్సవాలకు ప్రారంభ సూచిగా విశ్వశేషుల సమక్షంలో ప్రధానాచార్యులు భూమాత అనుగ్రహం కోసం భూమాతకు విశేష ఆరాధన చేశారు. భక్తి శ్రద్దలతో మట్టిని సేకరించి, యాగశాలకు చేరుకున్నారు. ప్రధానాచార్యులు బ్రహ్మస్థానంలో ఉండి విశేష ఆరాధనలు చేశారు. ఈ సందర్భంగా యాగశాలలు నిత్యాగ్నహోత్రాన్ని వెలిగించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఈ వెలుగుతూనే ఉంటుంది. కళ్యాణం నాటి నుంచి ఉత్సవాలు ముగిసే వరకు శ్రీవారు యాగ శాలలోనే కొలువు తీరుతారు. పుట్టమన్ను సేకరించి యాగ శాలలు, నవధాన్యాలను వలక పోస్తారు. ఇందులో మొలకలు ఏ దిక్కున ఎక్కువ వస్తాయో ఆ వైపు పంటలు భాగా పండుతాయన్నది భక్తుల నమ్మకం. అంకురార్పణ అనగా ప్రకృతి ఆరాధన, ప్రకృతి అనగా భూదేవి, శ్రీ పని ప్రారంభించాలన్నా మొదట స్త్రీని పూజించి కార్యక్రమంలో భాగస్వామిని చేయడం పూర్వ నుంచి వస్తున్న ఆచారం అని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు తెలియజేశారు. మొదటి రోజు కార్యక్రమం వేద మంత్రోచ్చారణలు మధ్య సాగింది.



### నేడు ప్రభుత్వం తరపున పట్టు పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి నారాలోకేష్ :

బ్రహ్మోత్సవాలలో కీలక ఘట్టమైన శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం సోమవారం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండువగా నిర్వహించనున్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వం తరపున ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించనున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. అంతకు ముందు ఉదయం ధ్వజారోహనలు గావిస్తారు. ఉత్సవాలకు అధిపతి అయిన గరుడేశ్వరుడు ధ్వజారోహణం గావించడమే ఈ వేడుక. గరుడేశ్వరుడు ఉత్సవాలు ముగిసే వరకు అలాగే ఉంచి తీర్థవాది రోజున అవరోహణ గావిస్తారు. ఈ వేడుకలను తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. తొలుత యాగ శాల నుంచి శ్రీవారి అమ్మవార్లను వేర్వేరుగా పల్లకిలో కళ్యాణ మండపానికి తీసుకొస్తారు. వేద పండితులు, మంత్రోచ్చారణల నడుమ శ్రీవారి ప్రతిరూపమైన కంకన బట్టచార్యుల వారు అమ్మవార్లకు మాంగళ్యధారణ గావించడంతో ఉత్సవం ముగుస్తుంది. సాధారణ వివాహాల మాదిరిగానే నరసింహుని కళ్యాణోత్సవంలో కూడా తలంబ్రాలు పోసుకోవడం, వేడుకకు హాజరైన వారు చదివింపులు సమర్పించడం, పూర్వం నుంచి వస్తోంది. శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేత నరసింహుని కళ్యాణం తిలకించడానికి ముక్కోటి దేవతలు విచ్చేస్తారని భక్తుల నమ్మకం. ఈ ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మున్సిపాలిటీలోని అన్ని ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలతో బ్రహ్మోత్సవాల స్వాగత ఆర్చ్‌లను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.

# ధర్మవరం చేనేత కళాకారుల ప్రతిభను రాష్ట్రపతి, గవర్నర్‌లకు తెలిపిన డిజైనర్


ధర్మవరం పట్టుచీరల గురించి రాష్ట్రపతి, గవర్నర్లకు వివరిస్తున్న డిజైనర్ నాగరాజు

**ధర్మవరం,మార్చి9(ప్రభాతవార్త)**

న్యూడిల్లీలో రాజభవన్లో ధర్మవరం చేనేత కళాకారుల ప్రతిభ గురించి రాష్ట్రపతి ద్రౌపదిమూర్మూ, గవర్నర్‌అబ్దుల్ నజీర్ కు ధర్మవరం డిజైనర్ నాగరాజు వివరించారు. ఆదివారం రాష్ట్రపతిభవన్ కార్యాలయంలో అజాది కా అమ్రిత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం చీరలను డిజైనర్ నాగరాజు, మరో చేనేత కార్మికుడు చిప్పలమార్కొండేయలు వారు తయారుచేసిన పట్టుచీరలను ప్రదర్శించారు. ఈనేపధ్యంలో రాష్ట్రపతి ద్రౌపతిమూర్మూ, గవర్నర్ అబ్దుల్నజీర్ లు చేనేత పట్టుచీరలను పరిశీలించగా వాటి గురించి క్లుప్తంగా వివరిం చి చేనేత కార్మికుల నైపుణ్యం, వారి ఆర్థికస్థితిగతుల గురించి వివరించారు. చేనేత కార్మికులు తయారు చేసిన పట్టుచీరలు, పట్టుపావడాలను చూపెడుతూ తయారీ గురించి తెలియజేశారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపతిమూర్మూ చిత్రముతో కూడిన పట్టుశాలువాను డిజైనర్ నాగరాజు చేనేత కళాకారుల తరపున బహుమతిగా అందజేశారు.

# పరీక్షల సమయంలో...హాస్టల్స్ పర్యవేక్షణ గాలికి...!

- స్థానికంగా నివాసం లేని పలువురు ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు
- మరి కొందరు వార్డెన్లది కూడా అదే తీరు - స్థానికంగా చిన్న రూంను అద్దెకు తీసుకున్న వైనం
- ఆ రూంలో నివాసం ఉండకుండా జిల్లా కేంద్రానికి పరుగులు
- ఉన్నతాధికారులను తప్పుదావ పట్టిస్తున్న కొందరు డివిజన్ అధికారులు,వార్డెన్లు
- సోషల్ వెల్ఫేర్ డీడీ నెల రోజులుగా ఒక్క హాస్టల్ కూడా తనిఖీ చేయని వైనం
- పరీక్షల సమయంలో కూడా నిర్లక్ష్యం చేస్తే ఉత్తీర్ణత శాతం ఎలా పెరుగుతోంది?






**అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త**

ప్రస్తుతం పరీక్షల సమయం. ఇలాంటి సమయంలో ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు భరోసా చాలా అవసరం. అలాంటి భరోసా కల్పించాల్సిన డివిజన్ స్థాయి అధికారులు, కొందరు వార్డెన్లు స్థానికంగా నివాసం లేకుండా సొంత ఊరు-ఇళ్లకు పరుగులు తీస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ డీడీ దాదాపు నెల రోజుల్లో ఒక్క హాస్టల్‌ను కూడా తనిఖీ చేయకపోవడం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-77 హాస్టల్స్‌లో 7729 మంది, ఎస్టీ-20 హాస్టల్స్-రెసిడెన్సియల్స్ హాస్టల్స్‌లో 3291 మంది, బీసీ-102 హాస్టల్స్‌లో 12,053 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి వార్డెన్, ఏఎస్‌డబ్ల్యూవో, ఏబీసీడబ్ల్యూవో, డీబీసీడబ్ల్యూవో-డీఎస్‌డబ్ల్యూవో, డీడీ స్థానికంగా నివాసం ఉండి హాస్టల్స్‌ను నిత్యం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు అన్ని రకాలకుగా భరోసా కల్పించాలని ప్రభుత్వ నిబంధన వుంది. కానీ తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో స్థానికంగా నివాసం లేకుండా ప్రతి రోజు సాయంత్రం రైలు ఎక్కి సొంతూరు అయిన ఎమ్మిగనూరు (పక్కజిల్లా)కు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అలాగే ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో స్థానికంగా నివాసం లేకుండా ప్రతి రోజు అనంతపురంకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అలాగే కళ్యాణదుర ం ఏఎస్‌డబ్ల్యూవోగా అదనపు బాధ్యతలు తీసుకున్న అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో కళ్యాణదుర ం డివిజన్‌కు వారంలో ఒక రోజు మాత్రమే వెళ్లి అలా వెళ్లి ఇలా వచ్చేస్తున్నారు. అంతే కాకుండా గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో కూడా గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక నివాసం లేకుండా...ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రతి రోజు అనంతపురంకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ ఏఎస్‌డబ్ల్యూవోకే డీడీ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ గత నెల 15న ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి నుంచి నేటీ వరకు ఒక్క హాస్టల్‌ను కూడా తనిఖీ చేయకపోవడం గమనార్హం. అంతే కాకుండా తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో కూడా స్థానికంగా నివాసం లేకుండా అనంతపురంకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా కదిరి ఏఎస్‌డబ్ల్యూవో కూడా స్థానికంగా నివాసం ఉండకుండా ప్రభుత్వ నిబంధనలను దర్జాగా బేఖాతర్ చేస్తూ...ప్రతి రోజు సొంతూరు అయిన రాయచోటి (పక్కజిల్లా)కు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఆయన కొన్ని రోజులు తర్వాత నేను కూడా స్థానికంగా ఉన్నానని చెప్పుకోవడానికి ఒక చిన్న రూంను అద్దెకు తీసుకున్నారు. అందులో ఒక్క రోజు కూడా బస చేయకుండా ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు కదిరి బస్టాండ్‌కు వచ్చి రాయచోటి బస్సు ఎక్కి సొంతూరుకు వెళ్లి తిరిగి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు కదిరికి చేరుకుంటున్నారు. ఆయన ప్రతి రోజు బస్సు ఎక్కడం, దిగడం వంటి దృశ్యాలు బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాల్లో కూడా రికార్డు అయ్యింది. అంతే కాకుండా హాస్టల్స్‌ను కూడా తూతూమంత్రంగా పర్యవేక్షణ చేస్తున్నారనే ఆరోపణలు కూడా చాలా ఉన్నాయి. ఆయన ఇక్కడికి వచ్చిన మొదట్లో వార్డెన్ల సమావేశ నిర్వహించి...నాకు రాయకీయ పలుకుబడి వుంది, నా భార్య కూడా ఎంప్లాయే...నన్ను ఎవ్వరైనా డీ కొట్టగలా? అని భారీగా సినిమా డైలగ్‌లతో వార్డెన్ల భయాందోళనలకు కూడా గురి చేశారని అప్పట్లో వార్డెన్లు ఆరోపించారు. ఆ తర్వాత గత బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ప్రస్తుత డైరెక్టర్ కూడా తనకు బాగా తెలుసునని, వారికి మా ఊరేనని ఆ విధం కూడా వార్డెన్లను భయాందోళనలకు గురి చేసినట్లు ఆరోపణలున్నాయి. అలాగే మహిళా ఉన్నతాధికారిణి (డీబీసీడబ్ల్యూవో) పట్ల కూడా ఆయన దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలున్నాయి. ఇక రెండో శనివారం, ఆదివారం వస్తే సొంతూరుకే పరిమితం అవుతున్నారు. అంతే కాకుండా ధర్మవరం ఏబీసీడబ్ల్యూవో కూడా స్థానికంగా నివాసం లేకుండా ప్రతి రోజు సొంత ఊరు అయిన తాడిపత్రి (పక్కజిల్లా)కు రాకపోకలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ...హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వదిలేశారనే ఆరోపణలున్నాయి. అంతే కాకుండా హిందూపురం ఏబీసీడబ్ల్యూవో స్థానికంగా ఒక రూం అద్దెకు తీసుకొని...అక్కడ నివాసం ఉండకుండా ప్రతి రోజు సొంత ఊరు అయిన కదిరికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా పెనుకొండ ఏబీసీడబ్ల్యూవో కూడా స్థానికంగా ఆ శాఖ మంత్రి ఉన్నారనే భయం లేకుండా స్థానికంగా నివాసం లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రతి రోజు సొంత ఊరు హిందూపురంకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కదిరి ఏబీసీడబ్ల్యూవో, తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవోలు పక్క జిల్లాకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. పక్క జిల్లాకు వెళ్లాలంటే జిల్లా కలెక్టర్ లేదా జిల్లా అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ ఆ ఇద్దరు అధికారులు ఎవరికి అనుమతి తీసుకోలేదని తెలిసింది. సోషల్ వెల్ఫేర్ డీడీ (ఎఫ్ఏసీ), కొందరు ఏస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లు స్థానికంగా నివాసం లేకుండా హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వదిలేశారని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈనెల 1 నుండి ఇంటర్, 17 నుండి పదో తరగతి పరీక్షలు కూడా జరుగుతున్నాయి. పరీక్షల సమయంలో బీసీ హాస్టల్స్ వార్డెన్లు వారానికి మూడు రోజులు, ఏబీసీడబ్ల్యూవోలు రెండు రోజులు, డీబీసీడబ్ల్యూవో, డీడీ ఒక రోజు హాస్టల్స్‌లో బస చేయాలని ఆ శాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ ఉమ్మడి జిల్లాలో డీడీ తప్ప మిగిలిన ఏ ఒక్క అధికారి, వార్డెన్ కూడా హాస్టల్స్‌లో బస చేయలేదని అధికారుల ద్వారా అందిన సమాచారం. ఇలా పరీక్షల సమయంలో విద్యార్థులకు భరోసా కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తే ఉత్తీర్ణత శాతం ఎలా పెరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. దీనిపై ఆయా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందించి ప్రభుత్వ నిబంధనలు, డైరెక్టర్ ఆదేశాలు పాటించని అధికారులు, వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

# గోరంట్లలో ఉగ్రరూపం దాల్చిన హిందూ సంఘాలు..!!

- హిందూ నివాసాల మధ్య...ఆ ప్రార్థనా మందిరాలు తొలగించండి - అనుమతులు నిల్
- శబ్ద కాలుష్యం ఫుల్ అంటూ హిందూ సంఘాలు ఆగ్రహం
- గోరంట్లలో రెండు ప్రార్థనా మందిరాల తీరుపై బిజెపి, బిజెవైఎం, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి సంఘాలు అభ్యంతరాలు
- పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఆ రెండు ప్రార్థనా మందిరాల నిర్వాహకులతో పాటు నిరసనకారులు
- మత ఘర్షణలకు తావులేదు..సమస్యలు ఏమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలి : సిఐ శేఖర్ స్పష్టం


ప్రార్థనా మందిరాన్ని మూసివేయిస్తున్న దృశ్యం


ఇరువర్గాలతో చర్చలు జరుపుతున్న సిఐ .

**గోరంట్ల మార్చి 9 ప్రభాతవార్త**

మేము ఏ మతం వారికి వ్యతిరేకం కాదు అయితే ఒక మతానికి సంబంధించిన వ్యక్తుల నివాసాలు లేకున్నా మెజారిటీ హిందువుల నివాసాల మధ్య ప్రైవేటు అద్దె షెడ్లలో ఎలాంటి అనుమతులు లేకుండా అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించే విధంగా ఆ మత ప్రచారకులు డిజె శబ్దాలతో సమీప నివాస ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆదివారం గోరంట్ల పట్టణంలో హిందూ సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. గోరట్ల పట్టణంలోని 1వవార్డు పరిధిలోని చౌడేశ్వరికాలనీ మెజారిటీ హిందువులు నివసిస్తున్న ప్రాంతంలో ఒక ప్రైవేటు షెడ్డును అద్దెకు తీసుకొని ఇతర ప్రాంతాల నుంచి అన్యమత ప్రచారకులను తీసుకొచ్చి అనుమతులు లేకుండా మైకులు ఏర్పాటు చేసుకొని సమీప ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలానికి చెందిన భారతీయ జనతాపార్టీ, యువమోర్చా, విశ్వహిందూపరిషత్, ఆర్ఎస్ఎస్ సంఘాలు స్థానిక ప్రజల పక్షాన వందలాదిమంది ఆందోళనకు దిగారు. ఇందులో భాగంగా చౌడేశ్వరికాలనీ ప్రాంతంలో షెడ్డులో నిర్వహిస్తున్న ప్రార్థనలను హిందూ సంఘాల వారు అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్ది చెప్పారు. అయితే ఈ ప్రాంతంలో మీ మతానికి సంబంధించి ఎన్ని కుటుంబాలు వున్నాయని ఒకటి లేక రెండు మినహా ఏ ఒక్కరూ లేరని అలాంటి సందర్భంలో హిందూ నివాసాల మధ్య ఈ ప్రార్థన మందిరాన్ని అనధికారికంగా ఏర్పాటు చేయడం ఏమిటని ఇలాంటి చర్యల వల్ల మెజార్టీ ప్రజలు విద్వేషం నెలకొని విభేదాలకు దారి తీసే పరిస్థితి వస్తుందని బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, నియోజకవర్గం కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వహిందూపరిషత్ హరి, యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, సురేష్, విజ్జి, కర్ణ, వెంకటేష్, కట్టా నారాయణ, తదితరుల ఆధ్వర్యంలో వందలాదిమంది ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో చౌడేశ్వరికాలనీ ప్రాంతంలో అద్దె షెడ్డులో నిర్వహిస్తున్న ప్రార్థనా మందిరాన్ని ఉన్నపలంగా ఖాళీ చేసి వెళ్లిపోయారు. అలాగే 1వవార్డు పరిధిలోని మరో ఇంటిపై అద్దె షెడ్డులో ఇలాంటి ప్రార్థనా మందిరాన్ని ఏర్పాటు చేశారని ఒక్కసారిగా హిందూ సంఘాల నాయకులు, ప్రజలు అక్కడికి చేరుకొని ఆ ప్రార్థనా మందిరం నిర్వాహకులతో వాగ్వివాదానికి దిగుతూ జైశ్రీరామ్, భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భంలో ఆ ప్రార్థనా మందిరంలో వున్న మహిళలతో కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని వివాదానికి కారణమైన రెండు ప్రార్థనా మందిరాల నిర్వాహకులతో పాటు హిందూ సంఘాల నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఇరువర్గాలతో చర్చలు జరుపుతూ ఏ ఒక్కరు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని హెచ్చరించారు. సమీప ప్రాంత వాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రార్థనలు చేసుకుంటామని సోదర భావంతో మెలుగుతామని ఆ మత ప్రార్థన మందిరాల నిర్వాహకులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఇరువర్గాలు సమ్మతిస్తూ శాంతియుతంగా అక్కడి నుండి వెనుతిరిగారు.


మార్చి 11 న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం దూరం చేసే కుట్ర జరుగుతోంది

ఫీజు రియంబర్స్మెంట్ కు తూట్లు పొడిచిన ఘనత చంద్రబాబుది

02ATP09_02ATP09.qxd 09-03-2025 PM 10:45 Page 1



12 వ పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి

## 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

పాఠశాల ఉపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**సోమందేపల్లి మార్చి 9 ప్రభాతవార్త**

పన్నెండవ పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడి శెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు యం.వి.కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో పెనుకొండ డివిజన్ కోర్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదకొండవ పిఆర్సీ జూన్ ముప్పై 2023 నాటికి పూర్తయిందని, జులై నుండి నూతన పిఆర్సీ అమలు కావాల్సి వుందని కాని ఇంతవరకు పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు.గత వైసీపీ ప్రభుత్వం కమీషన్ ఏర్పాటు చేసి కమీషనర్ మాత్రమే నియమించి సిబ్బందిని నియమించపోవడంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.ఇప్పటికైనా అధికారంలో ఉన్న తెలుగుదేశం ఉమ్మడి కూటమి ప్రభుత్వం స్పందించి పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని, భవిష్యనిధి,ఎపిజిఎల్ఐ లోన్లు, సరండర్ లీవ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటును స్వాగతిస్తున్నామని కాని బలవంతపు విలీనాలను, ప్రాథమికోన్నత పాఠశాలల రద్దును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.కిష్టప్ప పెనుకొండ డివిజన్ నాయకులు యన్.శ్రీనివాసులు, హెచ్.బాబు,కె.కాలయ్య,గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎస్ఐల బదిలీ

**గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త**



బదిలీ అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో సబ్ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న బాలాజీనాయక్, శ్రీనివాసులు ఆదివారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ శేఖర్ ఆధ్వర్యంలో బదిలీ అధికారులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. గోరంట్ల పోలీస్‌స్టేషన్ నుండి బదిలీ అయిన బాలాజీ నాయక్ అన్నమయ్య జిల్లాకు, శ్రీనివాసులు నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళుతున్నట్లు తెలిపారు. బాలాజీనాయక్ ఇటీవల గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

## నేటి నుండి కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**చిలమత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త**



కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి

చిలమత్తూరులో వెలసిన కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభంకానున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం అభిషేకాలు, అర్చనలు, స్వస్తి పుణ్యాహం, రక్షా బంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, దీక్షా హోమం, రాత్రి ధ్వజా రోహణం, మహామంగళహారతి, ప్రసాదవినియోగం పూజా కార్యక్రమాలు, 11న ఉదయం అభిషేకాలు, అర్చనలు, మోహినీ ఉత్సవం, 12న అభిషేకాలు, అర్చనలు, ధనోత్సవం, దీపోత్సవం, రాత్రి హనుమంత వాహనోత్సవం, 13న స్వామివారి కళ్యాణోత్సవం, రాత్రి గరుడవాహనోత్సవం, 14న శ్రీస్వామి వారి బ్రహ్మరథోత్సవం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, దూళోత్సవం, 15న అభిషేకాలు, అర్చనలు, రాత్రికి ముత్యాలపల్లకి, దోపుతిరునాళ్ళు, 16న వసంతోత్సవం, ధ్వజావరోహణం, 12 మంగళహారతులు ఉయ్యాలోత్సవం, 17న అభిషేకాలు, అర్చనలు, పుష్ప యాగం, రాత్రి శయనోత్సవం, 18న సుప్రభాతసేవ, భగవదాశీర్వచనము లతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు తరలి రావాలని దేవాలయం రథోత్సవ కమిటీ వారు తెలియచేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి మార్చి 9 ప్రభాతవార్త**

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరమవుతాయని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ పేర్కొన్నారు. లేపాక్షిలోని కొండూరు క్రాస్ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం ద్విచక్రవాహనదారులకు రహదారి భద్రత నియమాలపై హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం పనికిరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అవసరమైన డాక్యుమెంట్లను దగ్గర వుంచుకోవాలన్నారు. కారు వాహన చోధకులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించరాదన్నారు. రహదారి నిబంధనలు కఠిన తరమయ్యాయని వారు పేర్కొన్నారు.

## గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా జీవించండి

**గుడిబండ మార్చి 9 ప్రభాతవార్త**



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ

మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలో ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తన సిబ్బందితో కలిసి పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.అలాగే బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మట్కా, జూదం, అక్రమ మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎవరైనా అటువంటి పనులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ పాతన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

## మహిళలు పురుషులతోపాటు వృద్ధి చెందాలి



మహిళా వారోత్సవాలలో భాగంగా మహిళా టీచర్లకు సన్మానం

**అగళి, మార్చి 9 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన అగళిలో విజ్ఞాన భారతి పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ.. పురుషులతోపాటు మహిళలు వృద్ధి చెందాలని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్నారు. ఒక్క మహిళ విద్యావంతురాలు అయితే ఇల్లేకాక, ఆ పాఠశాలకు, ఆ ఊరికి, మంచి జరుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని అంతరిక్ష యానం నుంచి నౌకాయానం, విమాన యానం, సాంకేతికంగా అభివృద్ధి చెందడంతోపాటు అన్ని శాఖల ఉద్యోగాల్లోనూ ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని, ఇది మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ఇలా మహిళలు చేసే ఉపయోగం అంతా ఇంతా కాదని వారు నిరంతరం శ్రమిస్తుంటారని వారి సేవలను కొనియాడారు. మహిళా ఉపాధ్యాయులకు హెచ్ఎం చంద్రకళ, సన్నమ్మ, సవిత, నందీష్, గురుమూర్తులను పూలమాలలతో శాలువాతో సన్మానించారు.

## గుండుమలకి ఎంఎల్సీ పదవి దక్కాలని పూజలు

**గుడిబండ మార్చి 9 ప్రభాతవార్త**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి కి ఎంఎల్సీ పదవి దక్కాలని మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్ ఆధ్వర్యంలో తెలుగదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలబడి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశారని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుండుమల తిప్పేస్వామికి ఎంఎల్సీ పదవి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్, మైనారిటీ నాయకుడు షబ్బీర్, రమేష్, శ్రీనివాస్, మారుతి, మంజునాథ్, ఉమేష్,వెంకటరమణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందించిన ఎస్ఐ

**గుడిబండ మార్చి 9 ప్రభాతవార్త**



బహుమతులు అందిస్తున్న ఎస్ఐ

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాలలో విద్యార్థులకు గుడిబండ ఎస్సై రాజకుల్లాయప్ప ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఆదివారం ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప బహుమతులు అందించారు ఈ క్రమంలో బహుమతులు అందించేందుకు వచ్చిన ఎస్సై రాజ్ కుళ్ళాయప్ప కు నాడు విద్య నేర్పిన గురువు మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ ఎస్ఐ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రమణ, కళాశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**హిందూపురం టౌన్ మార్చి 09 ప్రభాతవార్త**

హిందూపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరికల్చర్ కార్యాలయం వద్ద ఓ గుర్తు తెలియని యువకుడు (29) ఆదివారం ఉదయం చెట్టుకి ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు రెండవ పట్టణ సిఐ కరీం మాట్లాడుతూ యువకుడి ఆచూకీ లభ్యం కాలేదు అని ఆచూకీ తెలిసిన వారు రెండవ పట్టణ సిఐ 94407 96845 ను సంప్రదించాలని కోరారు.

## శుభకార్యం లో పాల్గొన్న టిడిపి నాయకులు

**అమరాపురం మార్చి 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్త అజయ్ కుమార్ గృహప్రవేశ వేడుకల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మడకశిర నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మంజుతారక్, జడ్పీటీసీ నరసింహమూర్తి,సీనియర్ టిడిపి నాయకులు రామకృష్ణ ,మాజీ సర్పంచ్ పాండురంగప్ప, మాజీ సర్పంచ్ చంద్రప్ప, వడ్డే రమేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి పూజ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన ముఖ్య నాయకులకు శాలువతో సన్మానం చేశారు.

## రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కొత్తచెరువు మార్చి 9 ప్రభాతవార్త.**

కొత్తచెరువు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది రైల్వే పోలీసులు అందించిన వివరాల మేరకు కొత్తచెరువు కి సమీపంలో నాగిరెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద శనివారం రాత్రి 1:30 సమయంలో 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక మగ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు ఆయన ఊరుకగాని ,పేరు గాని తెలియదన్నారు రైల్వే డ్రైవర్ ఇచ్చిన మెసేజ్ మేరకు హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు సదరు శవం ను గుర్తించిన వారు హిందూపురం రైల్వే పోలీస్ మొబైల్ నెంబర్ 9441238182 తెలిపి దర్యాప్తునకు సహకరించవలసిందిగా కోరారు

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

**బ్రహ్మసముద్రం మార్చి 9 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలంలోని ఎర్రగొండపురంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు వీరేశ్ వెడ్స్ పల్లవి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు కార్యకర్తలతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కన్వీనర్

## త్వరలోనే భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు

మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు వెల్లడి...!



వైసీపీ నుండి బీజేపీలోకి చేరిన దృశ్యం

**ధర్మవరం, మార్చి 9, ప్రభాతవార్త**

ధర్మవరంలోని 33వ వార్డు వైసీపీ నాయకులు కుంచపు రవి, గుండగుల నరేశ్, తమ అనుచరులు, మిత్రబృందంతో కలిసి ఆదివారం భారతీయ జనతా పార్టీలో (బీజేపీ) చేరారు. వీరికి మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి హరీశ్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిని చూసి ఆకర్షితులైన కుంచపు రవి, గుండగుల నరేశ్ తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారన్నారు. ధర్మవరం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వీరు బీజేపీకి మద్దతు తెలిపారని హరీశ్ బాబు పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై హరీశ్ బాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరం నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడ్డాడు. "కేతిరెడ్డి ధర్మవరంలోని సందుల్లో తిరుగుతూ, ఎక్కడ అందమైన భవనాలు కనిపించినా వాటిని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చాలా చేశాడు, ప్రజా సంక్షేమం కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి, ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడు" అంటూ మండిపడ్డారు. ఇలాంటి భూ అక్రమాలకు పాల్పడే వ్యక్తులను ప్రజలు అంగీకరించలేదు అందుకే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు. ధర్మవరంలో భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు త్వరలోనే తీసుకుంటామని తెలియజేశారు. ధర్మవరం ప్రజలు నిజమైన నాయకత్వ లక్షణాలు ఉన్నటువంటి సత్య కుమార్ యాదవ్ గారిని ఎంచుకున్నారు కాబట్టే ఈరోజు ధర్మవరం అభివృద్ధి మార్గంలో నడుస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర శేఖర్, సాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి మహిళ నాయకురాలు కంచం లీలా వతి, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంగజాల రాజు, కుంచపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బీసీ నాయకులు తలారి లక్ష్మీనారాయణ, తాడిమర్రి మండల అధ్యక్షులు రాము, అప్రాచెరువు వీరనారప్ప, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీష్ నోరు అదుపులో పెట్టుకో

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు



మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**ధర్మవరం, మార్చి 9, ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మధు ఆదివారం సాయంత్రం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ హరీష్ నీ స్థాయి గుర్తుపెట్టుకుని మాట్లాడాలని బిజెపి నాయకుడు హరీష్ ను ఉద్దేశించి హితవు పలికారు. అంతేకాకుండా నువ్వు ధర్మవరానికి అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా వచ్చావ్ ఇక్కడ నువ్వు ఎప్పుడు ఉంటావో ఉడుతావో తెలీదు నువ్వు సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ అన్నను మాట్లాడ్నట ఏంటని ప్రశ్నించారు. గతంలో హరీష్ బాబు హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దగ్గర వుండి చేసినటువంటి ఘన కార్యాలు అందరికీ తెలుసునని, అలాంటిది హరీష్బాబు మా సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణ గారిని మాట్లాడే స్థాయి ఆయనకు లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో అనేక అవినీతి ఆరోపణలు వున్న వారిని బిజెపి పార్టీలోకి చేర్చుకోవడమే కాకుండా పక్కనే పెట్టుకొని ధర్మవరం లో ప్రజలను, వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేసి వ్యాపారస్తులతో ఎంత డబ్బులు వసూలు చేసారో అందరికీ తెలుసన్నారు. తాడిమర్రి మండలంలో ఆదాని హైడల్ పవర్ ప్రాజెక్ట్ పనుల వద్దకి వెళ్లి అడ్డుకోవడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుమ్మడికాయల దొంగ అంటే నన్నే అన్నారంటూ ముందుగానే నీ భరతం పట్టే టైం వస్తుందని ఉగిపోయి మాట్లాడుతున్నావ్ జాగ్రత్త అంటూ తీవ్రంగా సిపిఐ నాయకులు హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా, శ్రీనివాసులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ఇల్లు కూల్చివేత...!



ఆటో డ్రైవర్ ఇంటిని కూల్చేసిన దృశ్యం

**ధర్మవరం, మార్చి9, ప్రభాతవార్త**

ధర్మవరంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ శ్రీనివాసులు ఇంటిని టీడీపీ మాజీ కౌన్సిలర్ భర్త వీరన్న దౌర్జన్యంగా జేసీబీతో అర్ధరాత్రి కూల్చివేశారు. బాధితుడు శ్రీనివాసులు తెలిపినవివరాల మేరకు...తనకు కేతిరెడ్డికాలనీలో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇంటిని నిర్మించుకున్నాను. అయితే నా స్థలంలో ఎలా ఇళ్లు కడతావంటూ మాజీ కౌన్సిలర్ భర్త వీరన్న పలుమార్లు గొడవకు వచ్చాడు. ఈ క్రమంలో 20 రోజుల క్రితం కూడా తన ఇంటికి దూరి బెదిరింపులకు దిగారన్నారు. పోలీసులకు కూడా పిర్యాదు చేశానన్నారు. అయినా శనివారం అర్ధరాత్రి తాను, కుటుంబసభ్యులు ఎవరు ఇంటిలో లేనిసమయంలో తన ఇంటిని జేసీబీతో కూల్చివేశారని తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసులు పిర్యాదు. మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## ధర్మవరంలో మహిళ అదృశ్యం...!

**ధర్మవరం, మార్చి9,(ప్రభాతవార్త)**

ధర్మవరం పట్టణంలోని రాంనగర్ కు చెందిన సుకన్య అదృ శ్యమైనట్టు భర్త క్రిష్టారెడ్డి పిర్యాదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిందని. రాత్రయిన ఇంటికి రాక పోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో గాలించిన ప్రయోజనం లేదని. దీంతో ఆదివారం ఉదయం క్రిష్టారెడ్డి పోలీసులకు పిర్యాదుచేయడంతో ఆయన పిర్యాదు మేరకు అదృశ్యం కింద కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కుక్కల దాడిలో ఐదుమందికి గాయాలు

**ధర్మవరం, మార్చి9 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో పలు ప్రాంతాలలో కుక్కల దాడిలో ఐదుమందికి తీవ్రగాయాలయ్యాయి. దారి వెంట వెళ్తున్న వారిపై ఉన్నఫలంగా వీధి శునకాలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. లోనికోటకు చెందిన ఇమామ్ హుస్సేన్, శారధానగర్కు చెందిన రెడ్డమ్మ, గాంధీనగర్కు చెందిన ప్రభాస్, గొట్లూరుకు చెందిన జీవన్ కుమార్ అనే బాలుడితోపాటు మొకరిపై కుక్కలు దాడి చేసితీవ్రంగా గాయపరిచాయి. దీంతో గాయపడిన వారు హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి ఇంజక్షన్లు వేశారు. కుక్కలు వీధులలో స్వైరవిహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, వీటిని మ ఎన్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రులు నారా లోకేష్, సత్యప్రసాద్

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌శ్రీ

**సత్యసాయి జిల్లా, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మరియు ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, రాష్ట్ర రెవిన్యూ రెవిన్యూ శాఖ, మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి తి. సత్యప్రసాద్ లు ఈనెల 10వ తేదీ సోమవారం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని ఉండవల్లి నివాసం నుండి 3.15కి బయలుదేరి సాయంత్రం 4.15 నిమిషాలకు విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు అక్కడినుంచి విమానాశ్రయంలో బయలుదేరి పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5 గంటలకు చేరుకుంటారన్నారు. పుట్టపర్తి విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 6.15 నిమిషాలకు కదిరి చేరుకొని, శ్రీ ఖాద్రి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అనంతరం కళ్యాణ ఉత్సవంలో పాల్గొని సాయంత్రం 7:00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు మంత్రి రిజర్వుడుగా ఉంటారన్నారు. అనంతరం రాత్రి సమయంలో కదిరి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి కడప విమానాశ్రయంకు రాత్రి 11 గంటలకు చేరుకొని, అక్కడి నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లనున్నట్లు తెలియజేశారు. అలాగే రాష్ట్ర రెవిన్యూ రెవిన్యూ శాఖ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తి. సత్యప్రసాద్ సోమవారం విజయవాడలోని తాడేపల్లి నివాసం నుండి 3.15కి బయలుదేరి సాయంత్రం 4.15 నిమిషాలకు విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు అక్కడినుంచి విమానాశ్రయంలో బయలుదేరి పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5 గంటలకు చేరుకుంటారని, పుట్టపర్తి విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 6.15 నిమిషాలకు కదిరి చేరుకుంటారు, శ్రీ ఖాద్రి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల పాల్గొంటారు. అనంతరం రాత్రి సమయంలో కదిరి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి కడప విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రి 11 గంటలకు చేరుకుంటారు అక్కడి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరి వెళ్లనున్నట్లు తెలియజేశారు.

## బిజెపిలో 40 మంది చేరిక

-జిల్లా అధ్యక్షులు రాజేష్‌కి ఘన స్వాగతం



బీజేపీ పార్టీలో చేరిన నాయకులు

**కనేకల్లు, మార్చి 09 ప్రభాతవార్త:**

కనేకల్లు మండలంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌కి ఘన స్వాగతం పలుకుతూ కనేకల్ టౌన్ శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణమండపం నందు భారతీయ జనతా పార్టీ లోకి కనేకల్ మండల అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మాల్యం గ్రామ నివాసి ఆయిన కరణం నరేంద్రరావు స్వామి మరియు వారి బంధు మిత్రులు అనుచరులు మల్యం గ్రామం నందు దాదాపు 40 మంది భారతీ జనతా పార్టీలోకి చేరినారు. ప్రధాన కార్యదర్శి కే. క్రాంతికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కనేకల్ టౌన్ నందు పదిమంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌ని కనేకల్ గర్నమెంట్ హాస్పటల్ నుండి చిక్కనేశ్వర స్వామి కళ్యాణమండపం వరకు డబ్బు డోలు డ్రమ్స్ మధ్య భారీ ర్యాలీ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు సమక్షంలో దాదాపు 60మంది బిజెపి పార్టీలో చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కండువా కప్పి సాధరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ నాయకులు కె చిరంజీవ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర దేవి అసెంబ్లీ కన్వీనర్ కే హిరోజీరావు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా అరుణమ్మ జిల్లా మోర్చా దగ్గుబాటి సౌభాగ్య జిల్యా కార్యదర్శులు సత్యనారాయణ తిమ్మారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమూర్ చిక్కన్న గోపాల్ రావు సీనియర్ నాయకులు మీసాల రవికుమూర్ హురలి నాగభూషణ అంబోజీ రావు బీజేవైఎం మండల అధ్యక్షుడు ఏ తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపీ నాయకులు

- సూపర్ సిక్స్ అమల్లో కూటమి ప్రభుత్వం విఫలం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య

**కంబదూరు, మార్చి09 , ప్రభాతవార్త**

కంబదూరు వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో సమన్వయకర్త తలారి రంగయ్య సూపర్ సిక్స్ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం విఫలమైందని కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. కంబదూరు మండల కేంద్రంలోని ఓబయ్య వ్యవసాయ క్షేత్రం నందు ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ హనుమంత రాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు . ఈ ఆత్మీయ సమావేశానికి కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడవకముందే ప్రజల్లో వ్యతిరేకతను ముట్టగట్టుకుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు అందించాల్సిన సంక్షేమాన్ని మరిచి వైసీపీ నాయకులు పై అక్రమ కేసులు బనాయించడం పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించగా సీఎం చంద్రబాబు నాయుడు మాత్రం టిడిపి నాయకులకు మాత్రమే పని చేయండి అని చెప్పడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని ఖండించారు. ప్రభుత్వం బీటీపి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకపోతే రైతులతో కలిసి పాదయాత్ర చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రంగయ్య అన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఖండించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆత్మీయ సమావేశంలో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని వైసీపీ ఆయన నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందించకుండా దగా చేసిన ప్రభుత్వం విధానాన్ని ఖండిస్తూ నెల 12న వైసీపీ తలపెట్టిన యువత పోరుకు సిద్ధం కావాలని విద్యార్థులను కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎల్ ఎం మోహన్ రెడ్డి, తిప్పేస్వామి, స్థానిక జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు , నీలి శంకరప్ప, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు డా.బొమ్మయ్యా, ఎంపీపీ తనయుడు భీమేష్, సర్పంచ్ తనయుడు గంగాధర , మహిళ నేతలు చందన శివాజీ ,ప్రియాంక, ఆర్టీఐ తాలూకా అధ్యక్షుడు కిరణ్ , మైనార్టీ నాయకులు దాదు అన్ని మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు , వైసీపీ రాష్ట్ర,జిల్లా, తాలుక స్థాయి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం కోసం ఈ ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుంది

## - ఎన్టీఆర్ వైద్య సేవ పథకం వర్తించని వారికి సాయం చేస్తోంది
## - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, మార్చి 9 ప్రభాతవార్త
పేదల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన 16మందికి రూ.14లక్షలు 96వేలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వీరికి రామగిరి మండలం వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పేవారని, అయితే సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వలన చాలా మందికి వైద్యం అందలేదన్నారు. మా ప్రభుత్వం రాగానే ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తృతం చేశామన్నారు. కొందరికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అందని పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిన వారికి కూడా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పార్టీలకతీతంగా అందిస్తున్నామని, గతంలో లాగా పేదల ఆరోగ్యం విషయంలో కూడా పార్టీలు చూడటం లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

# మహిళలకు సమాన హక్కులు అమలయ్యే వరకు పోరాటం - సామాజిక వేత్త దేవి - అనంతలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



నృత్యం చేస్తున్న మహిళలు

అనంతపురం మార్చి 9 ప్రభాతవార్త
సమాజంలో మహిళలకు సమాన హక్కులు అమలు అయ్యే వరకు మహిళా లోకం ఐక్యమత్యంతో పోరాడుదామని ప్రముఖ సామాజిక వేత్త దేవి అన్నారు. విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పేర్కొన్నారు. అనంత మహిళా వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక లలితకళాపరిషత్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రిష్ణ కళామందిరం నుంచి లలితకళాపరిషత్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభా కర్, గైనకాలజిస్ట్ డాక్టర్ బాలాకుమారి ర్యాలీని ప్రారంభించారు. వేలాదిగా మహిళలు, విద్యార్థినిలు ర్యాలీలో పాల్గొని నృత్య ప్రదర్శన, కోలాటం, వంటి ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం లలిత కళాపరిషత్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంత మహిళ వేదిక సభ్యులు, ఎల్‌కె పి కార్యదర్శి పద్మజ, జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన అధ్యక్షతన డాక్టర్ హేమలత ఆహ్వానితులుగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, సామాజిక వేత్త దేవి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, కెనరాబ్యాంక్ రీజనల్ మేనేజర్ యాదయ్య, ప్రాంగ ణం అధికారి వనజా అక్కమ్మ, లక్ష్మి ఇండస్టీస్ అధినేత సందీప్‌కుమార్, రెడ్స్ భానుజా, ఇన్నర్‌వీల్ జయంతి, శ్రీవల్లి, స్టాఫ్ నర్స్ అసోసియేషన్ లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య వక్తగా హాజరైన సామాజికవేత్త దేవి మాట్లాడుతూ 78 స్వాతంత్ర్యంలోనూ మహిళలకు సమాన హక్కులు లేవ న్నారు. సమాజంలో కుటుంబం నుంచి ఆడ, మగ వ్యత్యాసం ఉందని, ఆస్తి హక్కులో సమానత్వం కొరవడిందని అన్నారు. సమానత్వం కోసం పోరాడుతున్నది మగవారి మీద కాదని, మహిళలు సమానులు కాదని చెప్పే భావాలపై అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రెండు ఒక్కటే అని వాటి సాధన కోసం కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ తాను మహిళగా ఐఎఎస్ చదివి మీ ముందు అధికారిగా నిలవడానికి తల్లి తండ్రులు, గురు వుల ప్రోత్సా హం, తన పట్టుదల, ఉన్నత ఆశయంతోనే సాధ్యమైం దన్నారు. ఐదవ సారి సివిల్స్ పూర్తి చేశానని అందు కోసం ఎంతో కష్టపడి చదువుకున్నారనని చెప్పారు. కావున ప్రతి మహిళకు ఏదైనా సాధించే శక్తి ఉంటుందని, మనలోని శక్తి సామర్థ్యాలను గుర్తించాలని అన్నారు. ప్రాంగణం అధికారి వనజా అక్కమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు దోహదపడాలన్నారు. కెనరా బ్యాంక్ ఆర్ఎం యాదయ్య మాట్లాడుతూ మహిళలకు క్యాన్సర్ రక్షణ బీమా సౌకర్యం కెనరా బ్యాంక్ కల్పి స్తోందన్నారు. డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ మహిళా సమానత్వం సాధన కోసం త్వరపడి పని చేయాలన్నారు. లలిత కళాపరిషత్ పద్మజ, డాక్టర్ హేమలత మాట్లాడుతూ 25 అసోసియే షన్‌లు సంయుక్తంగా అనంత మహిళా వేదికగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు ప్రశంసా పత్రాలతో సన్మానించారు. లక్ష్మి ఇండిస్టీస్ ఆధ్వర్యంలో వారికి చీరలు అందజేశారు. అనంతరం విద్యార్థినులు, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు బృందా, జెవివి నాయకులు లక్ష్మి, శశికళ, మాధవిలత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రమా దేవి, శ్రామిక మహిళా నాగమణి, ఐద్వా చంద్రిక, రామాంజినమ్మ, అశ్విని, యుటిఎఫ్ నాయకులు సరళ, మున్సిపల్ వర్కర్స్ లక్ష్మినరసమ్మ, ఆశా యూని యన్ లక్ష్మి, మద్యాహ్న భోజనం పద్మావతి, 108 యూనియన్ అనిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు ఎండిఎం వర్కర్ ఓసురమ్మ, స్వీపర్ జుబేదాబేగం, టైలర్ శ్రీదేవి, ఇంటి కార్మికురాలు సాహినా, ఆటో డ్రైవర్ కవిత, ఆశా వర్కర్ నాగమణి, జొమాటో శోభా, ఎఫ్ఎన్ఓ జ్యోతి, అంగన్‌వాడీ సాహినా, సాపింగ్ మాల్ వర్కర్ నసీమా, మున్సిపల్ వర్కర్ ఇమాంబి, ట్రాక్టర్ డ్రైవర్ నాగేశ్వరి, రైతులు గంగమ్మ, కౌలు రైతు అలివేలమ్మ, డ్వాక్రా లక్ష్మి, వ్యవసాయ కూలి జ్యోతి పాల్గొన్నారు.

# కూటమి హామీల అమలు కోసం పోరాడుదాం

## - 12న జరిగే యువత పోరును జయప్రదం చేయండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడు దామని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం నేతలు సూచించారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర ఆధ్వర్యంలో జిల్లా వైసిపి కార్యాల యంలో 12న జరిగే యువతపోరు విజయవంతంపై ఆదివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపిలో యువజన విభాగం సైన్యంలా పని చేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకాన్ని అందించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను యువజన విభాగం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.
గత వైసిపి పాలనకు, కూటమి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. మార్చి 12న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న యువతపోరు కార్యక్రమానికి యువత ను పెద్ద ఎత్తున సమీకరించాలని నేతలకు సూచించారు. జిల్లా యువజన విభాగం అధ్య క్షులు సాకే చంద్ర మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కువగా నష్ట పోయింది యువతే అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి న చంద్రబాబు నాయకత్వం లోని కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక నారాలోకేష్‌కు తప్పా ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. యువత పోరు విజయవంతానికి యువజన విభాగం ముందుండాలని ఆయన సూచించారు. కార్యక్ర మంలో యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ కు తూట్లు పొడిచిన ఘనత చంద్రబాబుది

## 9 నెలల పాలనలో హామీలు ఒక్కటీ అమలు చేయలేదు - ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే 12న యువత పోరునగర మేయర్ మహమ్మద్ వసీం



మాట్లాడుతున్న మేయర్ తదితరులు

అనంతపురం మార్చి 9 ప్రభాతవార్త
పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తీసుకు వస్తే 2014లో అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు తూట్లు పొడిచి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.తన క్యాంప్ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ ఎస్సి సెల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నరసింహులు, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.గతంలో ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలు,యువత, విద్యార్థులు,నిరుద్యోగులు, చూసి చలించి ఇచ్చిన హామీలలో భాగంగా 2019 లో విద్యా దీవెన,వసతి దీవెన ప్రవేశపెట్టి .ప్రతి యేటా విద్యా దీవెనకు రూ.2800 కోట్లు,వసతి దీవెనకు రూ.1100 కోట్లు కేటాయించి ప్రతి 3 నెలలకు ఒకసారి తల్లుల అకౌంట్ లలోకి నగదును జమ చేసిన ఘనతను సాధించారన్నారు.విద్యా వ్యవస్థ బలోపేతం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టి నాడు నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిం దన్నారు.ఇంగ్లీషు మీడియం,3వ తరగతి నుండి సబ్జెక్టు టీచర్ లు ఏర్పాటు,ట్యాబ్ లు పంపిణీ చేశారన్నారు. కూటమి 9 నెలల పాలనలో మాటలు తప్పా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల గురించి పట్టించుకోవడం లేదన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవ డంతో కొందరు విద్యార్థులు కళాశాలలు వదలి పనులకు వెళ్తున్నారని, మరికొందరు చదువులు పూర్తి అయినా సర్టిఫికేట్ లు అందక ఉద్యోగాలకు వెళ్లని పరిస్థితి ఉందని రాష్ట్ర వ్యాప్తంగా11 లక్షల మంది విద్యార్థులు కూటమి నేతల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శిం చారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, తొలి సంతకం చేసినా డీఎస్సీ విడుదల లేదని, అమ్మకు వందనం అమలు కాలేదని కేవలం వైసీపీ నేతలపై విమర్శలు తప్పా హామీల అమలుపై దృష్టి సరించ లేదని ఆయన విమ ర్శించారు. విద్యార్థులు, నిరుద్యో గులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 12న జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందించే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపుని చ్చారు.ఎస్సి సెల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన హామీలను ప్రజాపక్షంగా ప్రశ్నించేందుకు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా అడుగుతుంటే ఇవ్వకుండా దుర్మా ర్గంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు.11 స్థానాలు వస్తే ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించా రు.మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ మాట్లాడు తూ అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి నేతలకు దక్కుతుందని విమర్శించారు.ఫీజు రియం బర్స్మెంట్ చెల్లించకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపిం చారు. సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,రహంతుల్లా, వైసీపీ నాయకులు దాదు తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం దూరం చేసే కుట్ర జరుగుతోంది

## - ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించి విద్యార్థులను ఆదుకోండి - వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్ గౌడ్ - సంఘీభావం ప్రకటించిన పలు సంఘాల నేతలు



బిసి రమేష్‌గౌడ్‌తో సంఘీభావం ప్రకటిస్తున్న ఐక్య విద్యార్థి సంఘం నేతలు

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను రద్దు చేసి వారికి ఇంగ్లీష్ మీడియం దూరంచేసే కుట్ర పన్నుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 12న జరగనున్న యువత పోరుకు బిసి రమేష్‌గౌడ్‌తో కలిసి పలు విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృద్వి, పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుళ నరేంద్ర, జివిఎస్ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, గిరిజన విద్యార్థి నాయకులు లక్ష్మీపతినాయక్, ఎఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు బిల్లే జగదీష్, ఎస్‌విఎస్ఎఫ్ బిసి చక్రధర్ యాదవ్, హర్ష, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, బిసిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కేశవగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇంగ్లీష్ మీడియంను పేద విద్యార్థులకు దూరం చేసి కేవలం ఉన్నత వర్గాలు మాత్రమే ఇంగ్లీష్ మీడియం చదవాలన్న రీతిలో కొందరు మేధావుల ముసుగులో కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగా తెలుగు మహాసభల పేరిట తెలుగు ముద్దు, ఇంగ్లీష్ వద్దు అంటూ ప్రచారాలు చేస్తున్నారని, అవి చెబుతున్న వారి పిల్లలు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే చదువుతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టిపోతే సీఎంగా వైఎస్.జగన్ ఆ బకాయిలను చెల్లించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చి 9 నెలలు గడుస్తు న్నా ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో పేద విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు ఆందో ళన చెందుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేందుకై ఫీజు పోరు కార్యక్రమాన్ని వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగు తోందన్నారు. అనంతపురం నగరంలోని జడ్పి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ర్యాలీకి తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా ఐక్య విద్యార్థి సంఘాల నేతలు మద్దతు ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యార్థులకు బకాయిలు చెల్లిం చడం, బిసి హాస్టళ్లలో వసతులు కల్పించడం వంటి వాటిపై తాము పోరాడుతామని, పలు విద్యార్థి సంఘాల నేతలు పేర్కొన్నారు. సమావేశంలో నగరాధ్యక్షులు కైలాష్, నాయకులు బెస్త వెంకటేషులు, నరసింహులు, నాగేంద్ర, లబ్బే రాఘవ, వంశీ, గణేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడక ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను సవరించండి

## - ఎస్‌టియు నేతలు



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త
ప్రస్తుతము విడుదల చేసిన ఉపాధ్యాయ సీనియారిటీ జాబితా తప్పుల తడకగా ఉందని, ఉపాధ్యాయులు ఇచ్చిన వినతుల మేరకు, ప్రభుత్వము కల్పించిన సౌకర్యం మేరకు ఎవరికీ అన్యాయం జరగకుండా తప్పులు సరిచేసి సీనియారిటీ లిస్ట్‌ను ప్రకటించాలని డి.ఇ.ఒ.ప్రసాద్‌బాబు ఎస్.టి.యు జిల్లా శాఖ నేతలు వినతి పత్రం అందజేశారు. ఒక మేనేజ్ మెంట్ నుండి మరొక మేనేజ్ మెంట్‌కు వచ్చిన వారిని క్షుణ్ణంగా పరిశీలించి సీనియారిటీ లిస్ట్‌లో పొందుపరచాలని కోరారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లా ఎస్.టి.యు అధ్యక్షుడు జి.హరిప్రసాద్ రెడ్డి వినతి పత్రం మేరకు అభ్యంతరాలను ఇవ్వడానికి సత్యసాయి జిల్లాలోని మారుమూల ప్రాంత ఉపాధ్యాయులు వారి వినతులు ఇవ్వడానికి దివ్యాంగులు, అనారోగ్యం తో బాధపడుతున్న వారు ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున అభ్యంతరాలు సమర్పించుటకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంశాన్ని జాగ్రత్తతో పరిశీలించి సీనియారిటీ లిస్ట్‌లలో పొందుపరిచి లిస్ట్‌లను డి ఇ ఒ బ్లాగ్‌లో ఉంచుతామన్నారు. డి.ఇ.ఒ.ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కెచంద్రశేఖర్, జిల్లాకార్యదర్శి జి.మల్లిఖార్జున, జి.నారాయణస్వామి, బి.కె.ఎస్ మండల నాయ కులు రామాంజనేయులు, ఆత్మకూరు మండల అధ్యక్షులు వై.రవి తదతరులు పాల్గొన్నారు.

# మార్చి 11 న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్



పోస్టర్లు విడుదల చేస్తున్న ఏఐటీయూసీ మున్సిపల్ అనుబంధ సంఘ కార్మికులు

అనంతపురం మార్చి 9 ప్రభాతవార్త
మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత, నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని ప్రైవేట్ కంపెనీలకు/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు, ఆదివారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(తి॥గిగిది) ఆధ్వర్యంలో మార్చి 11న నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు ఒక్కటి కూ డా పరిష్కరించలేదన్నారు,మున్సిపల్ కార్మికుల నిర్వహణ ప్రైవేటు కంపెనీలకు/ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలన్నారు,వేతనాలు ఇవ్వడం నిర్వహణ పూర్తిగా మున్సిపల్ శాఖ తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెరగక చాలా నష్టపోయారని వేతనాలు పెంపుకై గత సమ్మె నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలన్నారు, నగరాల్లో, పట్టణాల్లో జనాభా పెరిగిందని కార్మికుల సంఖ్య గత 15 సంవత్సరాల నుండి అలానే ఉందన్నారు,కావున జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు, ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు, గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లు వాచ్మెన్ల వేతనాలు పెంచలేదని సత్వరం వీరికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలన్నారు, అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, పర్మినెంట్ కార్మికు లకు గత మూడు సంవత్స రాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంటు, మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలన్నారు, రెగ్యులర్ ఉ ద్యోగ కార్మికుల వలె ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్స రాలకు పెంచాలని మార్చి 11న ఛలో విజయవాడ కార్యక్ర మాలు నిర్వహి స్తామని కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో తి॥గిగిది నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీ వి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సమితి సభ్యులు ప్రసాద్, నాగేంద్ర బాబు, తిరుమలయ్య, ఎర్రప్ప,నాయ కులుశివా, నాగేంద్ర,తిమ్మప్ప తదిత రులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాలకు మోసం

## - ఈ నెల 12న యువత పోరును విజయవంతం చేద్దాం
## - వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్



: వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైసిపి నేతలు

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, విద్యార్థి, యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 12వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దామని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశే ఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో వారు వైసిపి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని మండి పడ్డారు. పేదలను విద్యకు దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, సూపర్‌సిక్స్ పథకాలకు దిక్కు లేదన్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తూ చేపట్టే యువత పోరును విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, మహేష్‌రెడ్డి, రాజారెడ్డి, సాయి రెడ్డి, నవీన్‌కుమార్, సిద్ధరాచర్ల సర్పంచు సాకే రామాంజినేయులు, రంగస్వామి, మాజీ డైరెక్టర్ నర్సయ్య, గంగాధర్, ఉల్లికల్లు నారాయణ స్వామి, లక్ష్మినారాయణరెడ్డి, పెరవలి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్,
మార్చి 9 ప్రభాతవార్త
సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఉదయం 9 నుండి 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీల ను అందచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మేకల కాపర్లకుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలి - మాజీ మంత్రి సాకే శైలజానాథ్



మేకల కాపర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వైసిపి నేతలు

శింగనమల,
మార్చి 9 ప్రభాతవార్త
నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో శనివా రం కలుషిత నీరు తాగి దాదాపు 35 మేకలు చనిపోయాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి నాయకులు డాక్టర్ సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుళ్‌రెడ్డి, నార్పల ఎంపిపి నాగేశ్వరరావు ఆదివారం మేకల కాపర్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వారి కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మ చొరవతో కుదుపులు లేని రోడ్లపై ప్రయాణం రై రై..!!

## - గోతుల ప్రభుత్వం గోడు పోయి...జనానికి కూటమి ప్రభుత్వంతో ఆనందం - నూతనంగా వేసిన గోరంట్ల టూ హిందూపురం, కదిరి రోడ్లు అభివృద్ధికి ఆనవాళ్లుగా చూపుతున్న నేతలు



నూతనంగా వేసిన రోడ్డును చూపుతున్న కూటమినేతలు



రోడ్డుపై పర్యటిస్తూ నాణ్యతను పరిశీలిస్తున్న నేతలు

గోరంట్ల మార్చి 9 ప్రభాతవార్త
గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ ప్రాంత రోడ్లు గోతులమయమై ప్రజలకు ప్రయాణం నరకయాతనగా మారిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గుంతల రోడ్లకు చెక్ పెడుతూ కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నాణ్యమైన తారు రోడ్లు వేయడం జరుగుతోందని ఇందుకు నిదర్శనమే రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ చొరవతో గోరంట్ల నుండి హిందూపురం వైపు మరియు గోరంట్ల నుండి కదిరి వైపు వున్న జాతీయ రహదారికి నూతనంగా వేసిన తారురోడ్లను సుందరీకరి ంచడం జరిగిందని గోరంట్ల మండల కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు బాలకృష్ణచౌదరి, పులేరు నరేష్, నాగేనాయక్, నిడిమామిడప్ప, ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివా సులు, మాజీ సర్పంచ్ రవినాయక్, పచ్చ అశోక్, నిమ్మల శ్రీధర్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, బిజెపి మండల అధ్యక్షు లు లక్ష్మినారాయణ, నియోజ కవర్గం పార్టీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వేసిన రోడ్లను కూటమి నాయ కులు పరిశీలిస్తూ అభివృద్ధికి నిదర్శనం కూటమి ప్రభుత్వమని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సమపాళ్లలో వేగవంతంగా జరుగుతోందని స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి జరుగు తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురువ మహేంద్ర, మరెడ్డిపల్లి నరసిం హులు, మేకల జయరాం, కమ్మవారిపల్లి వెంకటేష్, బొబ్బిలి రాము, రెడ్డప్ప, వాల్మీకి సోమశే ఖర్, మల్లాపల్లి పెయ్యాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.